

పద్మకు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా ఆర్. పద్మ

కవాడిగూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా కవాడిగూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు ఆర్.పద్మ నియమితులయ్యారు. సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు హైదరాబాద్ రీజనల్ ఆఫీసర్ షిఫ్ అలీకుమార్ ఈ విషయాన్ని ప్రకటించగా, గురువారం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ .. ఆర్. పద్మకు నియామక పత్రాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఆర్.పద్మ మాట్లాడుతూ, పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనకు సెంట్రల్ ఫిలింసెన్సార్ బోర్డులో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, డాక్టర్ కె లక్ష్మణ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎంసీ మహేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గంగపుత్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి బొల్ల రమేష్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆలయాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చిక్కడపల్లి వివేక్‌నగర్ అంజనేయస్వామి ఆలయం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్ వివరించారు. ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ తొలి సమావేశం గురువారం ఆలయం ఆవరణలోని సీతారామ కల్యాణ మండపంలో చైర్మన్ అధ్యక్షతన జరిగింది. మొదటగా స్వామివారికి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ 250 కిలోల వెండితో స్వామివారికి ఆభరణాలు, వెండి తొడుగులు, తోరణాలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందులో భాగంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయం గర్భాలయంలో వెండి మకరతోరణంతో కూడిన మండపం, ద్వార భాండములు, తలుపులకు వెండి రేకు నగిషీలతో తొడుగు, భవానీ శంకరస్వామి, భువనేశ్వరి అమ్మవార్ల గర్భాయ ద్వారభాండములు, తలుపులకు వెండిరేకు నగిషీతో తొడుగు పనులు ప్రారంభించేందుకు అనుభవం గల పనివారి నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు జి. పద్మావతి, అమర బాలకుమార్, సీతారాణి, నెల్లి శ్యామ్‌కుమార్, వివి శిశుకుమార్, ప్రతాప్, ఎ. వెంకట్‌రావు, ఆలయ ఈఓ మాచర్ల దేవనాథం తదితరులు పాల్గొన్నారు.

5న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రాంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్ వేర్) ఆధ్వర్యంలో ఈ నెల 5న చిక్కడపల్లి జోన్ పరిధిలోని విద్యానగర్ అచ్యుత్‌రెడ్డి మార్గం రెడ్‌క్రాస్ బిల్డింగ్ వద్ద జరగనున్నాయి. ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పోటీలు జరుగుతాయి. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీ య బహుమతిగా రూ.4 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేల రూపాయలు అందజేస్తారు. అలాగే, పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఇస్తారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల వారు 9985411018, 9393004039 ఫోన్ నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి.



అంజన్‌కుమార్‌ను సన్మానిస్తున్న గుండు జగదీశ్‌బాబు తదితరులు

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్‌కుమార్‌యాదవ్ సూచించారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గుండు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కాంగ్రెస్ నేతలు అంజన్‌కుమార్ యాదవ్‌ను కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు అమరం వినోద్, బాబ్జి, అనీష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బాలికల వసతి గృహానికి రిఫ్రిజిరేటర్‌ను అందజేసిన డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్

కుటుంబమే భవితకు బాసట

ముషీరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కుటుంబమే భవితకు బాసట అని అబిజ్ఞన భారత్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. గురువారం డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కుటుంబ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, వసతి గృహానికి రిఫ్రిజిరేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ.... కుటుంబం ప్రతి వ్యక్తి జీవితానికి ప్రధాన ఆధార స్తంభం అన్నారు. వ్యక్తుల మనోభావాలు, విలువలు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మూలాధారంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, నాయకులు శ్రీలక్ష్మి, జ్యోతిరాజా, జయశ్రీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ముషీరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ భరత్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. గురువారం భరత్‌నగర్ ప్రజల ఫిర్యాదు మేరకు జీహెచ్ఎంసీ ఏఈ మురళీతో కలిసి భరత్‌నగర్‌లో జైసింహ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు దీన్‌దయాల్ రెడ్డి, టెంట్‌హౌస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజు, పూసగోరక్‌నాథ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

● బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సామాజిక న్యాయ వేదిక జాతీయ సమన్వయకర్త, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కచ్చితంగా అమలు చేయాలని, క్రిమిలేయర్‌ను ఎత్తి వేయాలన్నారు. గురువారం కాచిగూడలో సామాజిక న్యాయవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, ఉద్యోగ రంగాలలో క్రిమిలేయర్ పూర్తి అడ్డంకిగా మారిందని, దీనిని ఎత్తివేయాలన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందన్నారు. డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు చంద్రపాల్, డి.కుమారస్వామి, మోక్షజ్ఞ, రవి, ప్రేమ్‌లాల్, జి.సమ్మయ్య, నవీన్‌కౌశల్, జితేందర్,సునీత, మణిబాల, కల్యాణి, సుధావాణి, నిర్మల, నర్మద పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో 50 శాతం డైరెక్టర్ పోస్టులు బీసీలకే ఇవ్వాలి

●రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్



విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ నియామకాలలో 50 శాతం పోస్టులను బీసీ అధికారులచే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలలో 24 డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, వాటిలో 12 పోస్టులను బీసీ అధికారులకే కేటాయించాలన్నారు. గురువారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 8న విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహిస్తున్న విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో సుమారు 24 వేల మంది ఉద్యోగులను ఆర్టిజన్లుగా కొనసాగిస్తున్నారని, వీరికి అర్హతల మేరకు ప్రభుత్వం తక్షణమే పదోన్నతులు కల్పించాలన్నారు. 2014 జూన్ 2 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్ మాట్లాడుతూ, బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఫిబ్రవరిలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నెల 8న నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ ఆర్.కృష్ణయ్యలు ముఖ్యఅతిథులుగా హజరవుతారని తెలిపారు. సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, ఎం.అశోక్‌కుమార్, డాక్టర్ చంద్రుడు, జి.బ్రహ్మేందర్‌రావు, యాదగిరి, ఎన్.రాజేందర్, సదానందం, శివాజీ, ఎం.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు తీరని అన్యాయం

●ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యమకారుల జేఏసీ నాయకులు

రాంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ల్యాండ్, ఎలక్ట్రిసిటీ, బియ్యం, ఫోన్‌ట్యాపింగ్, ఈ కార్ రేసింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై వెంటనే విచారణ జరిపించి జైలులో పెట్టాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి, కోశాధికారి చంద్రన్న ప్రసాద్, నాయకులు డోలక్ యాదగిరి, పి.గండయ్య, అరుణ, అంజలి, రేణుక, శంకర్‌రావు, వెంకటస్వామి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్ష ఎంపిక సమావేశంలో పాల్గొన్న పార్టీ పరిశీలకులు శారదమల్లేష్, విద్యాధర్‌రెడ్డి తదితరులు

అడిక్‌మెట్ బీజేపీ అధ్యక్ష పదవికి 8 మంది పేర్లు

●డివిజన్ ఎన్నికల పరిశీలకులు శారదమల్లేష్

రాంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్ష పదవి కోసం 8 మంది పోటీ పడ్డారని డివిజన్ ఎన్నికల పరిశీలకులు శారదమల్లేష్, విద్యాధర్‌రెడ్డి, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రామ్ తెలిపారు. గురువారం లలితానగర్‌లో డివిజన్ బీజేపీ ప్రస్తుత అధ్యక్షుడు ఆర్. నరేష్ అధ్యక్షతన అధ్యక్ష ఎన్నికల కోసం పేర్లు సేకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డివిజన్‌లోని పార్టీ రాష్ట్ర, జిల్లా, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, డివిజన్ అధ్యక్ష పదవిని కోరుతూ మాజీ అధ్యక్షుడు పి.సాయికృష్ణయాదవ్, మాధవి, కె.సాయిలు, కిషోర్, ఆర్.శ్రీకాంత్‌గౌడ్, ప్రదీప్‌కుమార్, విశ్వనాథ్‌శాస్త్రి, సుజాత పేర్లు ఇచ్చారని తెలిపారు. పార్టీ అధిష్టానం వీరిలో ఒకరిని అధ్యక్ష పదవికి ఎంపిక చేస్తుందన్నారు. 35 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల లోపు వారికి పార్టీ నిబంధనల ప్రకారం అధ్యక్ష పదవి కోసం పేర్లు సేకరించామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.శేషసాయి, ఎంసీ మోహన్, జగదీష్‌గుప్తా, దర్గానర్సింగ్‌రావు, బి.ఎం.ఎస్.వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వివిధ డివిజన్ల నుంచి వచ్చిన పేర్లు ...

డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం గురువారం నిర్వహించిన సమావేశంలో వచ్చిన పేర్లను బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మల్లంపేట రమేష్‌రామ్ వెల్లడించారు. ముషీరాబాద్ డివిజన్ నుంచి బి.లక్ష్మారెడ్డి, కంచికుమార్, జమల్‌పూర్ ఆయుష్‌కుమార్, కవాడిగూడ నుంచి దిలీప్‌యాదవ్, ప్రభాకర్, కేశవరాజు, సూర్యనారాయణగౌడ్, రమేష్‌బాబు, అనిల్‌కుమార్, రమేష్‌గౌడ్, అన్షుల్ అగర్వాల్ పేర్లు వచ్చాయన్నారు. గాంధీనగర్ డివిజన్ నుంచి డి.సత్యం, ఉమేష్, నవీన్‌కుమార్, ఎస్.నర్సింహ, డి.ఆనంద్ పేర్లు వచ్చాయని తెలిపారు. ఈ జాబితాను పార్టీ అధిష్టానానికి అందజేస్తామన్నారు. భోలక్‌పూర్, రాంనగర్ డివిజన్ల అధ్యక్షుల అభిప్రాయ సేకరణ ఒకట్రెండు రోజుల్లో జరుగుతుందన్నారు.

కష్టపడి పనిచేసే వారికి అధ్యక్ష పదవి : కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర పార్టీ నిర్ణయంతో కష్టపడి పనిచేసేవారికి గాంధీనగర్ డివిజన్ అధ్యక్ష పదవి దక్కుతుందని డివిజన్ కార్పొరేటర్ ఎ. పావనీవినయ్‌కుమార్ అన్నారు. గురువారం అశోక్‌నగర్ వెల్ఫేర్ సెంటర్ హాల్‌లో డివిజన్ బీజేపీ అధ్యక్ష నియామక కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) రవిప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు. కార్పొరేటర్ పావని మాట్లాడుతూ, గాంధీనగర్ డివిజన్ నుంచి అధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లు పరిశీలనకు వచ్చాయన్నారు. అందులో బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎం. ఉమేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, ప్రధానకార్యదర్శి నర్సింహ, ఓబీసీమోర్చా సోషల్‌మీడియా నగర కార్య వర్గసభ్యుడు దోనేటి సత్యం, యువమోర్చా నియోజకవర్గం కో కన్వీనర్ ఆనంద్‌రావుల పేర్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గానికి పంపుతామన్నారు.



వేంకట నక్షత్రరాజును సన్మానిస్తున్న ఓలేటి పార్వతీశం, రామరాజు

ఆధునిక కాలానికి అన్వయంతో నక్షత్రరాజు గీతా పరిచయం

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మహాభారతంలోని పాత్రలు ఆధునిక కాలంలోనూ తటస్థపడతాయని డా. వేంకట నక్షత్రరాజు(అమెరికా) అన్నారు. వంశీ ఇంటర్నేషనల్(అమెరికా) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం త్యాగరాయగానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అమెరికాలో స్థిరపడ్డ డా. వేంకట నక్షత్రరాజు గీతా పరిచయ ప్రసంగం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ వాల్మీకి రామాయణం రచించగా వ్యాసుడు మహాభారతం రచించారని, అవి వారి జీవితకాలంలోనే జరిగిన సంఘటనలని, వారే వాటికి ప్రత్యక్షసాక్షులన్నారు. నక్షత్రరాజు అమెరికాలో తన వృత్తిలో ఉండి కూడా దేశ సంస్కృతిలో భాగం అయిన మహాభారతంలోని గీతను సామాజిక దృక్కోణంలో అర్థం చేసుకుని ప్రసంగాలు చేయడం విశేషం అన్నారు. వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నక్షత్రరాజుకు ప్రవాస భారతీయ వంశీ గ్లోబల్ అవార్డ్‌ను బహూకరించారు.



ఎమ్మెల్సీ ఎం.కోదండరాంకు వినతిపత్రం సమర్పిస్తున్న డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు

బీసీ యువతకు ప్రత్యేక ఐఏఎస్ అకాడమీ కోసం వినతి

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని బీసీ యువతీ యువకులకు ప్రత్యేక ఐఏఎస్, ఐపీఎస్ అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు, తెలంగాణ బీసీ యువ చైతన్య పోరాట సమితి అధ్యక్షురాలు కె.సంజన విజ్ఞప్తి చేశారు. గురువారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాంను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో అకాడమీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ బీసీ యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వవచ్చని అన్నారు. హాస్టల్, లైబ్రరీ, స్టడీ సెంటర్లు కూడా అకాడమీలో అందుబాటులో ఉండాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారని వారు తెలిపారు.

అంబర్‌పేటను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

●అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



అంబేడ్కర్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

గోల్నాక, జనవరి 2(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలనే తపనతో నిరంతరం పని చేస్తున్నట్టు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం గోల్నాక డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో రూ.24 లక్షల వ్యయంతో నిర్మించ తల పెట్టిన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వారు బస్తీలో పర్యటించి ప్రజలను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న పలు సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ, రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకుంటూ నియోజకవర్గం అభివృద్ధియే లక్ష్యంగా ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందు కు సాగుతున్నానని అన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం విష్ణువర్ధన్, ఏఈ రోహిత్‌కుమార్, జీహెచ్ఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోహర్, బీఆర్ఎస్ ఆర్టీ నాయకులు గండి కోట జనార్ధన్, ఎ.సురేష్‌గౌడ్, వై.బుచ్చిరెడ్డి, బి.నర్సింగ్ రావుయాదవ్, ప్రభాకర్ ముదిరాజ్, పడకంటి అంజయ్యచారి, కె.లక్ష్మణ్‌గౌడ్, నిమ్మల యాదగిరి, రుద్రయ్య, బస్తీ పెద్దలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



కోదండ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత శివకుమార్, ప్రఫుల్ రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు

రైతు హామీల అమలుకు ప్రభుత్వం చర్యలు

● రాష్ట్ర వ్యవసాయ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి

రాంనగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఇచ్చిన హామీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నాయని, వీటిని రైతులు నమ్మవద్దన్నారు. లోయర్ ట్యాంక్ బండ్‌లో గల కార్పొరేషన్ కార్యాలయంలో ఎం.కోదండ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత శివకుమార్, ప్రఫుల్ రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండగ వరకు రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వపరంగా తాము కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్. -(రాంనగర్, ఆంధ్రజ్యోతి)



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నగర నాయకులు సిరిగిరి శ్యామ్ తదితరులు (రాంనగర్, ఆంధ్రజ్యోతి)



నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎమ్మెల్సీ కవితను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు రఘుపటేల్



విద్యార్థులకు మోడల్ పేపర్ పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ కార్పొరేటర్ గౌసుద్దీన్

క్రమశిక్షణతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

●ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

ముషీరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం భోలక్‌పూర్‌లోని అంజుమన్ హైస్కూల్, మదీపా ఉల్ తులూం హైస్కూ ల్ విద్యార్థినులకు పదో తరగతి మోడల్ పేపర్ బుక్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ.. విద్యపై విద్యార్థులు దృష్టి సారించి భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఎంఐఎం పార్టీ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, పుస్తకాలు ప్రతిఏటా అందజేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గౌసుద్దీన్, భోలక్‌పూర్ ఎంఐఎం ఇన్‌చార్జి యామిన్ ఖాన్, నాయకులు షరీఫ్, నూర్‌ఉల్ అసన్, అంజుమన్ సొసైటీ చైర్మన్ అక్తర్ అలీ, ఐరన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆజమ్ అలీ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి



అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు రూపొందించిన 2025 దివ్యాంగుల క్యాలెండర్‌ను గురువారం బర్కత్‌పురలోని నివాసంలో ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి. (బర్కత్‌పుర,ఆంధ్రజ్యోతి)



క్యాలెండర్ ఆవిష్కరణ

రాంనగర్ ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలిండియా ప్రేయర్ పవర్ చర్చ్ డైరెక్టర్ శ్యామ్ అబ్రహం, ఫాస్టర్ బ్రణహం, క్రైస్తవ నాయకులు సాల్‌మన్‌రాజ్, ఆడమ్స్, భాస్కర్, నిఖిల్ పాల్గొన్నారు - (ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

సీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

●కార్పొరేటర్ కన్నె ఉమాదేవి

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : నిధులు మంజూరైనా ఇంత వరకు కాచిగూడ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించలేదని కార్పొరేటర్ కన్నె ఉమాదేవి ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌లతో కలిసి బర్కత్‌పురలోని పలు ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించి సమస్యలను పరిశీలించారు. శాంతినికేతన్ పాఠశాల వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు ప్రారంభించలేదని, దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల తదితర ప్రాంతాలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు సంతోష్, భీమ్‌రాజ్, మురళీ, వాసు, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈలు నాగేశ్వరరావు, వినోద్‌కుమార్ తెలిపారు. అంబర్‌పేట, అశోక్‌నగర్ 11కేవీ ఫీడర్ల పరిధిలోని ఎంసీహెచ్ కాలనీ, ఆకాష్‌నగర్, లైబ్రరీ, చమన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అయ్యప్ప దేవాలయం, సిటీ సెంట్రల్‌లైబ్రరీ పరిధిలోని సాయిబాబా నర్సింగ్‌హోమ్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, బాపూనగర్, వివేక్‌నగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.